
# విద్యా వ్యవస్థలో సీఆర్పీలు కీలకం

## ఆర్థిక శాఖ మంత్రి హారీశ్ రావు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

విద్యావ్యవస్థలో సీఆర్పీల( క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్) పాత్ర కీలకమని మంత్రి హరీశ్?రావు అన్నారు. శనివారం ఖమ్మంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇంట్లో తెలంగాణ సీఆర్పీల అసోసియేషన్ క్యాలెండర్ ను మంత్రి హరీశ్ రావు, ఎంపీ వద్దిరాజు రవించంద్ర, పీఆర్టీటీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీర్పీల జిల్లా అధ్యక్షుడు మొలుగూరి వీరయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడు చిలక ప్రభాకర్, ట్రెజరర్ టీ వెంకటరత్నం, జిల్లా సెక్రటరీ కే బాబురావు, నాయుకులు యాకుబ్ ,బాలకృష్ణ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ.. సీఆర్పీల డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. సీఆర్పీలు విద్యాశాఖకు గుండెకాయ లాంటి వారన్నారు. త్వరలో జిల్లా స్థాయి ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇంకా బాగా పనిచేసి జిల్లాను ఉత్తమ స్థానం లో నిలబెట్టాలని కోరారు. జిల్లా సెక్టోరియాల్ ఆఫీసర్స్ కు, కార్యాలయ సిబ్బందికి అందరికి డైరీస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరీస్ ఆర్థిక సాయంచేసిన శ్రీరక్ష ఆస్పత్రి ఎండీ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సీఆర్పీల జిల్లా అధ్యక్షుడు మొలుగూరి వీరయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడు చిలక. ప్రభాకర్, ట్రెజరర్ టీ వెంకటరత్నం,జిల్లా సెక్రటరీ కే బాబురావు, నాయుకులు యాకుబ్, బాలకృష్ణ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. సహాయ సహకారాలు అందించిన శ్రీరక్ష ఆస్పత్రి ఎండీ, డాక్టర్ గోంగూర వెంకటే శ్వర్లుకు ఈ సందర్భంగా సీఆర్పీలు కృతతలు తెలిపారు.



## ఉక్రెయిన్ నుండి ఖమ్మానికి చేరుకున్న విద్యార్థులను





**ఖమ్మం, కెరటం న్యూస్**

రష్యా దేశం ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన పూజా హస్పిటల్ డాక్టర్ కుమార్తె పూజని, తిరుమలాయపాలెం మండలం , మేడిదచర్ల గ్రామానికి చెందిన రావుల మహేశ్ రెడ్డి లను భారతీయ జనతా పార్టీ మహిళలు శాలువతో సత్కరించారు. ఉక్రైన్ నుంచి మాతృభూమికి రప్పించిన ఇండియన్ ఎంబసీ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం వారు పడ్డ ఇబ్బందులు, అనుభూతులను పాలు పంచుకున్నారు. ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుకోసం ఒకరు, హెూటల్ మేనేజ్ మెంట్ కు సంబంధించిన కోర్సు కోసం మరొకరు వెళ్లారని పేర్కొన్నారు. యుద్ధం జరిగేటప్పుడు ఎటువంటి సదుపాయం లేక కాలినడకతో కొన్ని వందల వరకు నడుచుకుంటూ వచ్చారని, కొన్ని రోజుల వరకు తిండీ తిప్పలు లేక తాగటానికి నీరు దొరక్క అనేక రకాల ఇబ్బందులు పడ్డారని ఉక్రైన్ నుంచి వచ్చిన వ్యక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, మహిళా మోర్చా స్టేట్ లీగల్ సెల్ కో - కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, మహిళా మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్

## రాష్ట్ర ప్రజలకు మంత్రి పువ్వాడ

# సంక్రాంతి శుభాకాంక్షలు



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి పండుగన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, భోగి మంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరి యాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకుం టునట్లు పేర్కొన్నారు. మకరరాశిలోకి సూర్యుని ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని ప్రజలు సిరి సంపదలతో,భోగ భాగ్యాలతో తులతూగాలని మంత్రి అజయ్ ఆకాంక్షించారు. స్వరాష్ట్రంలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసుకో గలిగామని, పంటపెట్టుబడి సాయం, పలు రైతు సంక్షేమ పథకాలు, పటిష్ట చర్యలతో సీఎం కేసిఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నిత్య సంక్రాంతిని నెలకొల్పిందని మంత్రి అన్నారు. ఎన్ని కష్టాలెదురైనా సీఎం కేసిఆర్ నాయకత్వంలో సమర్థ వంతంగా ఎదుర్కొం టామని, రైతుల జీవితాల్లో నిత్య సంక్రాం తులను కొనసాగిం చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పునరుద్ఘాటించారు.

## అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇవ్వాలి




**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు పగిడికత్తుల రామదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్రూమ్ ఇల్లు, రేషన్ కార్డులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా ఆందోళన నిర్వహించారు. తొలుత స్థానిక ప్రధాన సెంటర్ నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యలను విస్మరించి మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్ లు ఇవ్వకపోవడంతో పెరిగిన నిత్యావసర ధరల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో కిరాయిలు చెల్లించలేక, డబల్ బెడ్రూమ్ ఇల్లు రాక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ఎనిమిదేళ్లుగా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రభుత్వ పథకాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకపక్క పెరిగిన నిత్యావసర ధరలు, మరోపక్క ప్రభుత్వ పథకాలు అందకపోవడం, వేధిస్తున్న అనారోగ్య సమస్యలు, కన్న బిడ్డలు పట్టించుకోక వృద్ధులు, భర్త లేక వితంతువులు, ఎటువంటి ఆసరా లేని ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని లేనియెడల రానున్న కాలంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ దారా ప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు చిర్ర బిక్షం, బచ్చలకూరి శ్రీనివాసరావు, తోళ్ల మురళీకృష్ణ, స్టీవెన్, జి ఆనంద్, కొండ దుర్గాప్రసాద్,

## మంత్రులను కలిసిన

# టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ శాఖా మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ టూరిజం, క్రీడా, పురావస్తు శాఖా మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్‌ని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర నివాసంలో మంత్రి హరీశ్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ టూరిజం, క్రీడా, పురావస్తు శాఖా మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్‌ని చిల్లకల్లు వద్ద ఘనస్వాగతం పలికిన టీ ఎన్ జీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏపీకి చెందిన మంత్రి జోగిరమేష్ నివాసంలో మంత్రులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.







